# వ్యభిచారం మరియు పరిత్యాగం

## Adultery and Divorce

లేఖనం : మత్తయి 5:27-32

### ఉపోద్ఘాతం

మన స్వాభావిక అవసరతలలో ఒక అవసరత కొరకు సంతృప్తిని పొందటం ఎలా అనే దానిపై ఎవరైనా ఒకరు "అధికారం"తో మాట్లాడినప్పుడు, చాలా మంది ప్రజలు వినడానికి ఇష్టపడతారు. ఒకవేళ అది లైంగిక వాంఛకు సంబంధించిన సమాచారమైతే ప్రజలకు "అంతా చెవులే" ఉంటాయి. ప్రతిరోజు మన ప్రపంచ సమాచార వ్యవస్థల ద్వారా లైంగిక చర్యలను గూర్చి లక్షల కొద్దీ సందేశాలు బయటకు వెళ్తున్నాయి. ఈ సమాచారాన్ని పొందడానికి లక్షల చెవులు మరియు కళ్లు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. ఈ సమాచారాన్ని ఎల్లప్పుడూ పొందేవారు వారికేమి చెప్పబడి చూపబడిందో దానిని సరిగా చేయటానికి ఎంత మాత్రమును పరిపక్వతలేని వారై యున్నారు. ఫలితం ఏమిటంటే పాత్ర గందర గోళం, జంతుస్థాయి నైతికత్వం, విడిపోయిన కుటుంబాలు మరియు మాదకద్రవ్యాలపై ఉన్న ప్రజల తరం.

మన స్వాభావిక అక్కరల కొరకైన సంతృప్తిని పొందటం ఎలా అనే దానిని గూర్చి ప్రవక్తల నందరిని మనం అడగాల్సిన ప్రశ్న ఏమనగా: "వారు అధికారంతో మాట్లాడ తారా?" వారు తెలియజేస్తున్న కార్యక్రమం సంతృప్తిని ఇస్తుందా లేక దురాశను ఇస్తుందా? లైంగిక సంతృప్తిని గూర్చిన సమాచారాన్ని వారు ఇస్తున్నట్లయితే, వారు వివాహమైన ప్రజలతో మాత్రమే మాట్లాడు తున్నారా? మన వాక్య భాగంలో, లైంగికత్వం అనే అంశంపై యేసు అధికారంతో మాట్లాడాడు. ఆయన పాఠాల కొరకైన సందర్భం ఎల్లప్పుడూ వివాహంలో ఒక స్త్రీకి మరియు ఒక పురుషునికి సంబంధించినదై వుంది. లోకం మరియు సంఘం ఈ రెండూ తప్పకుండా ఆయన చెప్పేది వినాలి.

పరిపక్వత గల ప్రజలలో లైంగిక అవసరత అనేది బలమైన అక్కరలలో ఒక అక్కర. ఒక వ్యక్తి గుణం కొరకు అది ఉత్పత్తి చేయగలుగు శక్తి తప్పక కోల్పోకూడదు. ప్రజలు ఈ కోరికను బట్టి ఆనందాన్ని మరియు బలాన్ని ఏకం చేయగలగటానికి ముందు వారు వివాహం చేసుకోవడానికి కావలసినంత పరిపక్వతగల వారై వుండాలి. వారి వివాహానికి ముందు ఇరు వర్గాలు జీవితం యొక్క ఆధారపడే స్థితి నుండి స్వతంత్రమగు స్థితికి వెళ్ళాలి. దీని అర్థమేమిటంటే వారి ఉద్రేకాలను మరియు వారి శరీరాలను వారు తప్పక స్వాధీనపరచుకోవాలి. వారి తల్లిదండ్రులను విడిచి ఒకటి గా మారాలి గనుక వారు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొంది వుండాలి (మత్తయి 19:5). ఈ మూడు చోట్ల కొంత వరకు వారు స్వతంత్రులగు వరకు అన్యోన్యాశ్రయమైన సంబంధాలలో వారి ప్రవర్తన కొరకైన పూర్తి బాధ్యతను తీసుకొనుటకు ప్రజలు సిద్ధపడలేదు. కుటుంబం అని పిలువబడే ఈ అన్యోన్యాశ్రయమైన సంబంధంలో భర్త నాయకుడై ఉన్నాడు (1 పేతురు 3:1-7).

లైంగిక అక్కరను తీర్చే దేవుని కార్యక్రమం వివాహమందు ఇద్దరు వేర్వేరు లింగ బేధములున్న వ్యక్తులను చేర్చేదైయుండగా, ఇది ఒక సంకీర్ణ కార్యక్రమమై వుంది (complex program). వివాహం అనేది ఒక దశలో ఇద్దరు వ్యక్తుల లైంగిక సంతృప్తి కోసం ఏక కాలమైన అనుసరణయై వుంది. ఒక వ్యక్తిని స్త్రీ శరీరంతోను, స్త్రీ మేదస్సుతోను, మరియు ఒక వ్యక్తిని పురుష శరీరంతోను, పురుష మేదస్సుతోను ఐక్యంగా వారి స్వాభావిక కోరికలన్నిటి యొక్క సంతృప్తిని పొందేలా వివాహం వారిని చేరుస్తుంది. వారు గనుక యేసుక్రీస్తు యొక్క అధికారిక బోధలను అనుసరించకపోతే వ్యభిచారానికి దారితీసే దురాశలో వారు చిక్కుబడతారు. ఒక అక్కర అనేది ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని అధిగమించగల బలంగా మారినప్పుడు, అది దురాశగా మారుతుంది. దురాశ మరియు ప్రేమ అనేవి తరచూ తారుమారవుతాయి. దురాశ అనేది అణచుకోలేని స్వార్థపూరిత కోరిక. గెలుపు/విజయం (win/win) అనే వైఖరిగల ప్రేమపై వివాహం తప్పక నిర్మించబడాలి. "నేను" అనే సర్వ నామం "మనం"తో భర్తీ చేయబడాలి.

నామ వాచకమైన వ్యభిచారం అనే పదం గ్రీకు పదమైన "మొయికోస్" (moichos) నుండి తర్జుమా చేయబడింది. ఇది వేరొక భాగస్వామితో అక్రమమైన లైంగిక సంబంధాన్ని కలిగియున్న వ్యక్తిని సూచిస్తుంది. (లూకా 18:11; 1 కొరింథీ. 6:9; హెబ్రీ. 13:4). "మొయికలిస్" (moichalis) నుండి వ్యభిచారిణి అనే పదం తర్జుమా చేయబడింది. ఈ పదం భౌతిక లైంగికత్వం యొక్క సాధారణ భావంలో వాడబడింది (2 పేతురు 2:14; రోమా 7:3). ఇది ఆత్మీయ భావంలో కూడా వాడ బడింది (యాకోబు 4:4). మత్తయి 15:19; మార్కు 7:21; యోహాను 8:3లో వ్యభిచారము అనే పదం "మొయికెయా" (moicheia) నుండి తర్జుమా చేయబడింది. వ్యభిచారము అనేది కార్యరూపంలో దానికదే వ్యక్తమగు హృదయం యొక్క పరిస్థితి.

మన వాక్య భాగంలో గ్రీకు క్రియా పదాలైన "మొయికావో" (moichao) మరియు "మొయికెయువో" (moicheuo). వ్యభిచారము అనే పదం కోసం తర్జుమా చేయబడ్డాయి. జారత్వము అనే పదం "పోర్నేయాస్" (porneias) నుండి తర్జుమా చేయబడింది. అపొ. కార్య. 15:20; 1 కొరింథీ. 5:1లో ఇది "అక్రమ లైంగిక సంబంధాన్ని" గూర్చి వాడబడింది.

> *"నేను మీతో చెప్పునదేమనగా-వ్యభిచారకారణమునుబట్టి గాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు; విడనాడబడిన దానిని పెండ్లాడువాడు వ్యభిచరించు చున్నాడు"*
>
> *మత్తయి 5:32.*

## పాఠం

లోకంలో ఉన్న ప్రజలు దేవుని చేత ఇవ్వబడిన లైంగిక అక్కరల కొరకు సంతృప్తిని పొందే నిమిత్తం వివిధ లైంగిక చర్యలను సాధకము చేస్తారు. దురదృష్టం చేత, జీవపు వెలుగైయున్న యేసుక్రీస్తు యొక్క నడిపింపు లేక వారు అలా చేస్తున్నారు. (యోహాను 1:3). వారు జీవ నియమాలను పాటించటంలో విఫలమయ్యారు. "సాధకము చేయుటలో తప్పేముంది? శాస్త్రవేత్తలు అంతా సాధకము చేసిన తర్వాతనే కదా నేర్చుకునేది" అని కొంత మంది అడగవచ్చు. మనం గనుక భౌతిక విషయాలను గూర్చి మాట్లాడుతున్నట్లయితే, సాధకము విఫలమైనప్పుడు కార్యక్రమం నాశన మవుతుంది మళ్లీ అంతా ప్రారంభించాలి. అయినప్పటికిని, మనం ఒక వ్యక్తి యొక్క "స్వభావం"తో వ్యవహరిస్తున్నప్పుడు, సాధారణంగా విఫలమైన అనుభవాలు గతంలో కలిగిన గాయాలకు సంబంధించిన పరిస్థితులను గుర్తు చేస్తుంటాయి. దేవుని నుండి వచ్చిన ఆత్మ దాని దాని పరిస్థితిలో గడిపిన సమయాన్ని బట్టి అది ముద్రించబడిన తర్వాత లేదా శ్రుతి చేయబడిన తర్వాత ఒక వ్యక్తి యొక్క స్వభావమై వుంటుంది.

మనలో కొంత మంది మన శరీరాలపై ఉన్న గాయపు మచ్చలను గమనించగలరు. ఇవి శరీర భాగాన్ని ఉపయోగించటాన్ని ఆటంకపరచకుండా విజయవంతంగా స్వస్థత పొందిన గాయపు మచ్చలు. మన గుణంపై మరియు మన వ్యక్తిత్వంపై పాప ఫలితంగా కలిగిన గాయపు మచ్చలు అనేవి ఆత్మీయ సంబంధమైనవి. వాటి స్వస్థత కోసం యేసుక్రీస్తు యొక్క కృప మరియు నడిపింపు అవసరమై వుంది. పాపం అనేది ధర్మవిరోధమైనది లేక అతిక్రమమైనది మరియు నియమము అనేది క్రొత్త నిబంధన యొక్క జీవ నియమమై వుంది (1 యోహాను 4:4; మత్తయి 26:28; రోమా 8:1,2; హెబ్రీ. 8:10). ప్రకృతి యొక్క దేవుని నియమాలను కనుగొనుటకు శాస్త్రవేత్తలు ప్రయోగం చేస్తారు. వారు కనుగొన్న నియమాలను మనం అభినందిస్తాం మరియు అవి విజయవంతంగా మన అనుదిన ఉపయోగానికి సరిపడతాయి. అయితే జీవ నియమాలను కనుగొనే నిమిత్తం క్రైస్తవులమైన మనం మన జీవితాలతో ప్రయోగం చేయాల్సిన అవసరత లేదు. యేసుక్రీస్తు ఇప్పటికే వాటిని లేఖనాలలో మన కోసం ఉంచాడు. వాటిలో చాలా వరకు కొండ మీద ఆయన చేసిన ప్రసంగంలో కనబడతాయి. మనం చేయాల్సినదంతయు ఏమిటంటే మన "స్వభావం" యొక్క ప్రస్తుత పరిస్థితిలో అవి ఎలా పనిచేస్తాయో అని వాటిని విని గ్రహించాల్సి వుంది. అది మాత్రమే చాలదు, వాటియందు మనం విశ్వాసముంచాలి. అలాగే వాటిని దేవుడు మన హృదయాలపై మరియు మన మనస్సులపై వ్రాసేలా లేదా ముద్రించేలా మనం ధైర్యాన్ని సహవాసాన్ని కలిగియుండాలి.

అంతరంగ పురుషుడైన -"స్వభావం"పై గాయపు మచ్చలను వదిలిపెట్టే లైంగిక సంతృప్తిని పొందుటకు విఫలమయ్యే యత్నమే వ్యభిచారమని యేసు చెప్పాడు. వాస్తవానికి, వ్యభిచారం అనేది మానవ శరీరానికి వ్యతిరేకంగా దుఃఖకరమైన పాపం. ప్రత్యేకంగా క్రైస్తవులకు ఇది దుఃఖరకమైన పాపం, ఎందుకంటే పరిశుద్ధాత్మ మనతో నివాసం చేయుచున్నాడు. దేవుని పరిశుద్ధాత్మ జారత్వము చేసే వ్యక్తితో ఏమాత్రమును ఉండడమనేది జరగదు (1 కొరింథీ. 6:18-20). ఇద్దరు వ్యక్తులను ఒకటిగా చేయటానికి సాంగత్యం అనేది ఒక బాట. ఒక వ్యభిచారపు క్రియ, మానవాళి ఆత్మయైన -"స్వభావం"పై వికారమైన అస్థిరత్వపు ప్రభావాన్ని కలిగియుంది.

వ్యభిచారం అనేది మరొక వ్యక్తి యొక్క భాగస్వామితో భౌతికమైన లైంగిక సంబంధం కలిగియుండటం మాత్రమేకాదు, వ్యభిచారం అనేది మనస్సులో జరుగుతుంది. వాస్తవానికి, అక్రమమైన లైంగిక క్రియ అనేది మంచం మీద కంటె మనస్సులోను హృదయంలోను జరుగేదై వుంది. అశ్లీల చిత్రాలు చూడటం మనస్సుకు సంబంధించిన లైంగికత్వాన్ని మేపుతుంది (feeds). కాని ఇది మానవ లైంగిక కోరిక యొక్క సంతృప్తి కొరకైన స్వాభావిక అవసరతను తృప్తిపరచదు. ఒక వ్యక్తి యొక్క స్వాభావిక అవసరతలలో ఉన్న ఏ అవసరతయైనా సంతృప్తిని పొందుట విఫలమవటమనేది ఒక వ్యక్తి "గట్టి బండవంటి" గుణాన్ని నిర్మించుకోవటానికి అతని లేక ఆమె యొక్క శక్తిని తక్కువ చేస్తుంది (మత్తయి 7:24-27). వివాహ బంధంలో ఇరువురు భాగస్వాములు వారి ఇతర స్వాభావిక అవసరతలతో పాటుగా ఒకరినొకరి లైంగిక అక్కరలను తృప్తిపరచుకొనుటకై సహకరించుకున్నప్పుడు, భార్యభర్తలిరువురికి బలమైన గుణమనేది ఫలితమై వుంటుంది.

ఒక వ్యభిచార గుణమనేది బలహీనమైన గుణం. వ్యభిచారులు మరియు వ్యభిచారిణులు వారి ఆరోగ్యకరమైన లైంగిక అక్కరలను అనారోగ్య పద్ధతిలో సంతృప్తి పరచుకొనుటకు ప్రయత్నిస్తారు. ఒక స్వంత భాగస్వామితో ఉన్న లైంగిక చర్య కాకుండా ఉండే అన్ని ఇతర లైంగిక చర్యలన్నియు జారత్వమై యున్నవి (1 కొరింథీ. 5:9,10). వివాహంలో కూడా కొంతవరకు లైంగిక చర్య అనారోగ్యంగా ఉండవచ్చు (హెబ్రీ. 13:4). అక్రమమైన లైంగిక పరిస్థితులలో ఏ వ్యక్తియు తన లైంగిక అక్కరల కొరకైన సంతృప్తిని పొందటం గాని సాంఘీక అంగీకరణ అవసరతల కొరకైన సంతృప్తిని పొందటం గాని జరగదు. తల్లిదండ్రులు అసంతృప్తిని పొందనప్పుడు కుటుంబ వాతావరణం పాడవుతుంది. అప్పుడు కుటుంబం మానసిక భద్రత మరియు ఆత్మీయ భద్రత కొరకైన వారి అవసరతను గాని పిల్లల అవసరతను గాని ఎంతో కాలం తీర్చదు. కుటుంబం యొక్క ఘనత మరియు మహిమ అదృశ్యమవుతుంది. లైంగిక దురాశలకు బలయ్యే వారు ఎల్లప్పుడూ ఉంటారు.

దురాశ అనేది లైంగిక వాంఛకు సంబంధించి స్వయం సంతృప్తి కొరకు మరొక వ్యక్తిని ఉపయోగించటానికి ఉండే వాంఛయై వుంది. ప్రేమ (అగాపే) లో, అంతరంగ స్వభావంలో ఒకని అహంకార హద్దుల విస్తరణను ఇది చేర్చదు. ఇది స్వచ్చంగా ఒక స్వార్థపూరిత కార్యం; అయిననూ, ప్రేమలో పడటం, ప్రేమలో ఉండటం మరియు ప్రేమించటం అనే పేర్లతో లోకం చేత ఇది వర్ణించబడుతుంది. *అగాపే* అనే గ్రీకు పదం యొక్క అర్థం స్వార్థాన్ని కలిగియుండలేదు (1 కొరింథీ. 13:1-7).

తల్లిదండ్రుల చేత బలహీనమైన గుణంతో పెంచబడిన పిల్లలే చాలా సందర్భాలలో లైంగిక జారత్వానికి బలవుతున్నారు. వారి తల్లిదండ్రులు సంతోషంగా లేరు, ఎందుకంటే వారి స్వాభావిక అవసరతల కొరకైన సంతృప్తిని వారనుభవించలేదు. వారి లైంగిక సంతృప్తి కోసం వివాహ బంధాన్ని విడిచి వారు బయటకు వెళ్లినప్పుడు పరిత్యాగం (divorce) వలన కుటుంబం ముక్కలై వేరవుతుంది. చెడ్డ భాగస్వామికి కలిగిన నష్టం అతడ్ని లేక ఆమెని వ్యభిచారిగాను లేక వ్యభిచారిణిగాను మారుస్తుంది (మత్తయి 5:32). భాగస్వామి గట్టిగా నిలబడి మళ్లీ వివాహం చేసుకోవచ్చు. వారు అవసరతను కలిగియుంటే వారికిలాంటి అధికృత ఉంది (మత్తయి 19:9).

కాని పిల్లలు గూర్చి ఏమిటి? వారి ప్రపంచానికి కలిగిన నష్టాన్ని ఎవరు బాగు చేస్తారు? వ్యభిచార గుణం గల తండ్రిని గాని తల్లిని గాని వారెలా ఘనపరచగలరు? (ఎఫెసీ. 6:1; కొలొస్స. 3:20). వారి తల్లిదండ్రులే వ్యభిచారాన్ని జరిగించినవారుగా, జారత్వాన్ని జరిగించినవారుగా ఉన్నట్లయితే, పిల్లలను "ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను" ఎవరు పెంచుతారు? ఎఫెసీ. 6:4. బహుశ ఇట్టి ఆలోచనలు యేసు మనస్సులో ఉన్నందున ఆయన ఇలా చెప్పాడు, "నా యందు విశ్వాసముంచు ఈ చిన్నవారిలో ఒకనిని అభ్యంతరపరచువాడెవడో, వాడు మెడకు పెద్ద తిరుగటిరాయి కట్టబడినవాడై మిక్కిలి లోతైన సముద్రములో ముంచి వేయబడుట వానికి మేలు." మత్తయి 18:6.

మోషే ధర్మశాస్త్రము "వ్యభిచరింపవద్దు" అని చెప్పెను. అయితే వ్యభిచారానికి సంబంధమైన కారణంతో వ్యవహరించటం వలన ధర్మశాస్త్రపు విధిని ఎలా నెరవేర్చాలో యేసు మనకు బోధించాడు. కారణం దురాశ. గ్రీకు పదమైన "ఎపితుమియా" (epithumia) నుండి దురాశ అనేది తర్జుమా చేయబడింది. ప్రాథమికంగా దీని అర్థమేమిటంటే బలమైన వాంఛ. అభివృద్ధి పొందటానికి మరియు ఫలించటానికి మన స్వభావాలు ఎలా రూపొందింపబడ్డాయో అనే దానిని గూర్చిన క్రొత్త నిబంధన జీవ నియమాలను ఈ బలమైన వాంఛ అతిక్రమించగలదు. దురాశ అనేది క్రైస్తవ వ్యక్తిత్వం మరియు క్రైస్తవ గుణం యొక్క అభివృద్ధికి వ్యతిరేకంగా ఫలించేదై వుంది. పురుషుడు, స్త్రీ మధ్య ఉండే లైంగిక సంబంధం పట్ల వివాహం కాని కొరింథీ క్రైస్తవులలో ఉన్న బలమైన వాంఛను గూర్చి అపొస్తలుడైన పౌలు వారిని హెచ్చరించాడు.

*నావలెనుండుట వారికి మేలని పెండ్లికానివారితోను విధవరాండ్రతోను చెప్పుచున్నాను. అయితే మనస్సు నిలుపలేనియెడల పెండ్లి చేసికొనవచ్చును; కామతప్తులగుట కంటె పెండ్లిచేసికొనుట మేలు.*
*1 కొరింథీ. 7:8,9.*

*అయితే ఒకని కుమార్తెకు ఈడు మించిపోయిన యెడలను, ఆమెకువివాహం చేయవలసివచ్చిన యెడలను, ఆమెకువివాహం చేయకపోవుట యోగ్యమైనది కాదని ఒకడు తలంచినయెడలను, అతడు తన యిష్టము చొప్పున పెండ్లి చేయవచ్చును; అందులో పాపము లేదు, ఆమె పెండ్లి చేసికొనవచ్చును. ఎవడైనను తన కుమార్తెకు పెండ్లి చేయనవసరములేక యుండి, అతడు స్థిరచిత్తుడును, తన ఇష్ట ప్రకారము జరుప శక్తిగలవాడునై, ఆమెనువివాహం లేకుండ ఉంచవలెనని తన మనస్సులో నిశ్చయించుకొనిన యెడల బాగుగా ప్రవర్తించుచున్నాడు.* *1 కొరింథీ. 7:36,37.*

పౌలు తన ఆలోచనలను పురుషులకు చెప్పినప్పటికిని, అదే విధమైన సూత్రాలు స్త్రీలకు కూడా వర్తిస్తాయి. స్త్రీ పురుషులు ఇరువురు లైంగికత్వం కొరకైన స్వాభావిక అవసరతను కలిగియున్నారు; అయిననూ, వారి ప్రేరేపణ ఒక విభిన్నమైన పద్ధతిలో జరుగుతుంది (1 తిమోతి 5:11). ఒక స్త్రీ రూపాన్ని చూడటం వలన పురుషులు చాలా తరచుగా ప్రేరేపించబడతారు (పరమ. 4:1-15). అయితే ఇది పురుషులపై ప్రభావం చూపినట్లుగా స్త్రీలపై ప్రభావం చూపదు. స్త్రీ తన భర్త శరీరాన్ని తన భర్త పోషించుకొను చున్నట్లుగానే ఆమె కూడా తన భర్త చేత బలపర్చబడటానికి, పోషించబడటానికి వాంఛను కలిగియుంటుంది (ఎఫెసీ. 5:29).

నేటి సాంకేతిక సమాచార వ్యవస్థ గల ప్రపంచంలో అమ్మాయిలు మరియు స్త్రీలు వారి శరీరాలను ప్రదర్శిస్తున్నారు. అబ్బాయిలు మరియు పురుషులు వారు ఇంతకు ముందెన్నడూ చూడనట్లుగా చూస్తున్నారు. ఇది దురాశ కొరకు విత్తనాన్ని విత్తుతుంది (1 యోహాను 2:15-17). సంతృప్తిని పొందడం కోసం ఈ పద్ధతిని ఉపయోగించకూడదని దేవుడు మానవులను హెచ్చరించాడు. అసభ్యకరమైన వస్త్రాలతో ఉన్న స్త్రీలను చూడటం వలన పురుషులలో లైంగిక కోరిక ప్రేరేపించ బడుతుంది (మత్తయి 5:28; 1 తిమోతి 2:9,10).

అణుకువ లేని విధంగా వస్త్రాలు ధరించుకోదలచిన క్రైస్తవ స్త్రీలు వారి తలంపులను పరీక్షించుకోవాల్సిన అవసరత ఉంది (2 కొరింథీ. 13:5). లైంగిక చర్య పట్ల వారు ఆసక్తిని కలిగియున్నారు గనుక వారు తమ శరీరాలను చూపిస్తున్నారని పురుషులు తలంచవచ్చు. బహుశ చాలా సందర్భాలలో పురుషులు తప్పుగా అర్థం చేసుకోవచ్చు. స్త్రీల అసభ్యత అనేది గర్వకారణ సమస్యను గాని లేదా తప్పు త్రోవ పట్టించిన సామాజిక కార్యక్రమాన్ని గాని సూచించవచ్చు. అసభ్యకరమైన వస్త్రాల యొక్క సమస్యలను గూర్చి పౌలు తిమోతికి పరిష్కారమిచ్చాడు (1 తిమోతి 2:9,10). అసభ్యకరంగా వస్త్రాలు ధరించే స్త్రీల యొక్క "చూపించు మరియు చెప్పద్దు" అనే పద్ధతి వివాహ నిబంధన బయట దురాశను మాత్రమే పెంచి లైంగిక సంతృప్తిని పొందటంలో

విఫలమవుతుంది. ఇది సాధించుట, సాంఘిక అంగీకరణ, భద్రత మరియు మహిమ కొరకైన వారి అవసరతలను తీర్చటానికి ఏ మాత్రం సరియైన పద్ధతి కాదు. దురాశ ఎప్పటికిని సంతృప్తి పరచబడదు.

లైంగికత్వం కొరకైన మానవాళి యొక్క స్వాభావిక అవసరత వివాహమందు సంతృప్తిపరచబడుతుంది. దేవుని చేత నియమించబడిన వివాహ నిబంధన తర్వాత, లైంగిక కార్యంలో సంతృప్తిని మరియు ప్రేరేపణను పొందుటకు స్త్రీలు ప్రదర్శించుట పురుషులు చూడటం అనేది సరియైనదే (1 కొరింథీ. 7:1-5). ఇదే "ప్రేమలో పడటం" అని తరచూ పిలువబడుతుంది. ఇది ఒక అద్భుతకరమైన సంతోషకరమైన సమయం కాని ఇది వివాహం తర్వాత జరగాలి. వివాహంలో ఒకటిగా అవ్వటానికి లైంగిక అక్కర అనేది పురుషునికి మరియు స్త్రీకి బలమైన ప్రేరణగా ఉన్నప్పటికిని, 1 కొరింథీ. 13:1-7 మరియు ఎఫెసీ. 5:22-33లో వివరించబడిన ప్రేమ ఇరువర్గాల యొక్క లక్షణమైయుండాలి. ఇట్టి తల్లిదండ్రుల ప్రేమ లక్షణం (parental quality of love) వారు ఒకరిపట్ల ఒకరు సహనంతో ఉండేలా మరియు దయకలిగి యుండేలా కారణమవుతుంది. వారు పోటీతత్వంతో గాని స్వార్థంతో గాని ఉండరు. వారు కోపపడటానికి నిదానిస్తారు. ఒకవేళ వారి కోపం రగిలితే ఒకరిలో ఒకరు వారి నమ్మకాన్ని పునరుద్ధరించుకోక మునుపు వారు "సూర్యుడ్ని అస్తమించ"నివ్వరు. (ఎఫెసీ. 4:26, 27). త్వరగా చర్య తీసుకోవటం చేత, దేవుని కొరకైన పిల్లలు గల కుటుంబంగా ఉండాలనే వారి వివాహం కొరకైన నిరీక్షణ రక్షించబడుతుంది.

పైన చెప్పబడిన కొరింథీ పత్రిక లేఖనాలు 7:8,9,36,37 నుండి మనం అర్థం చేసుకునేదేమిటంటే లైంగికత్వం కొరకైన అక్కర అనేది ప్రజల శరీరాలు ఉత్పత్తి చెందు స్థానంలోకి పూర్తిగా వృద్ధియగు సమయాన వారిలో ఉండే చాలా బలమైన సాధారణ వాంఛ. వారి జీవితాలలో ఈ స్థానం నొద్ద వారి అంతరంగ స్వభావం "క్రియ చేయటానికి వారు కలిగియున్న చిత్తం" యొక్క స్వాధీనంలో తప్పక ఉండాలి (1 కొరింథీ. 7:37). లోకంలో ఆదామునందున్న మనుష్యుని సమస్యను మరియు క్రీస్తులో ఆదామునందున్న మనుష్యుని సమస్యను వారు పూర్తిగా అర్థం చేసుకోవాల్సిన అవసరత ఉంది. పాప స్వభావపు వాంఛలను తృప్తిపరచుకునే ఒక అవకాశం క్రైస్తవులకుంది (రోమా 13:14). లైంగికత్వం కొరకైన వాంఛ, ఆదాము హవ్వలు దేవునితో ఉన్న నిబంధననను అతిక్రమించటాన్ని బట్టి వచ్చిన ఫలితం కాదు. ఈ వాంఛ మన సహజ పరికరంలో ఒక భాగం. లైంగిక కోరిక కోసం మనం సంతృప్తిని వెదకు విధానంలో మన గుణం మరియు వ్యక్తిత్వం యొక్క అభివృద్ధి కోసం జీవ నియమాన్ని పాటించటానికి క్రైస్తవులు జాగ్రత్తగా ఉండాల్సి వుంది.

ఒక పురుషుడు గాని స్త్రీ గాని వివాహం కోసం సిద్ధపడియుండవచ్చు; అయిననూ, వారి లైంగిక అక్కరను సంతృప్తిపరచుకోవడం కోసం మాత్రమే ఒక భాగస్వామిని ఎన్నుకోకూడదు. "ప్రేమలోపడటం" అనే భావంలో కొంత మంది ప్రజలు వారి లైంగిక కోరిక కోసం సంతృప్తిని పొందే వాంఛ విషయంలో గలిబిలి చెందుతారు. ఇది ప్రారంభ సమయం మొదలుకొని వివాహ భాగస్వాములను చెడు అవకాశాలకు నడిపిస్తుంది. యేసు భూమి మీద ఉన్న సమయంలో ఇది ఒక సమస్యగా ఉంది (యోహాను 4:16-18). ఇది నేటి పాశ్చాత్య సమాజాలలో గొప్ప సమస్యగా ఉంది. భాగస్వామిని ఎన్నుకోవడమనేది కలిసి జీవితాన్ని పూర్తిగా పంచుకునే సూత్రంపై ఉండాలి. ఒక పాత తత్వం (axiom) ఇలా ఉంది "నేను నిన్ను పైకెత్తుతాను నీవు నన్ను పైకెత్తు"; కాబట్టి వారి అన్యోన్యాశ్రయమైన సంబంధంలో ఇరువురూ పైకెత్తబడతారు.

ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ తమ తల్లిదండ్రులను విడిచి ఒకటిగా కలిసి జీవించాలని దేవుడు ఉద్దేశించాడు. వారి జీవితంలో మిగిలిన కాలంలో వారి తలంపులు, లక్ష్యాలు మరియు ప్రయత్నాల విషయంలో ఐక్యంగా ఉండాలి. ప్రత్యేకంగా ప్రేమ (అగాపే) లో వారు ఐక్యంగా ఉండాలి. వారిరువురూ కలిసి లోకాన్ని దాని సమస్యలను ఎదుర్కోవాలి. వారి పరస్పర ఆత్మీయ బంధం యొక్క లోతులో వారి ఉద్రేకాలను పంచుకోవటానికి ఒకరినొకరి మనస్సులలోనికి చొరబడుటలో వారు అభివృద్ధి చెందాలి. వారు ఒకరినొకరు వారి ఉద్రేకాలను, చరిత్రను పంచుకొనడం మాత్రమే కాదు, కాని ఒకరినొకరు వారి నిరీక్షణలను, ఆశలను మరియు కలలను పంచుకోవాలి. భవిష్యత్తు తరాల జీవితంలోనికి చేరే వారి పిల్లల కోసం వారి పరస్పర తలంపులు మంచి మాదిరిని నిర్మిస్తాయి. పని భారాన్ని మరియు కుటుంబ బాధ్యతలను పంచుకోవడమనేది కూడా ఉంది. పరస్పర సంతోషాన్ని పంచుకోవడమనేది వారి ఐక్యతలో చివరి స్థానం కాదు. లైంగిక సంబంధాలు ఖచ్చితంగా సంతోషకరమైనవిగా ఉండాలి. జంతు ప్రపంచంలో వలె ఏదో పిల్లల్ని కనడం మాత్రమే కాదు. పునరుత్పత్తి అనేది మాత్రమే ఉద్దేశమైనప్పుడు స్వాభావిక లైంగిక కోరికలోని శక్తిని మరియు సంతోషాన్ని వివాహ జీవితం కోల్పోతుంది.

ఈ బలమైన వాంఛలోని సంతృప్తి కోసం ఉన్న ఒకే ఒక్క దేవుని నియమం అనేది వివాహంలో లింగ బేధమున్న ఇరువురు వ్యక్తులకు సంబంధించిందై ఉండగా, వివాహంలోని దేవుని నియమాన్ని ప్రజలందరూ తప్పక అర్థం చేసుకోవాలి. ఏమిటది? వివాహం యొక్క దశలన్నియు దేవుని చేత ఏర్పరచబడ్డాయి, ఏ దేశం సంస్కృతి వలనా కాదు (ఆది. 2:24). ఇది కుటుంబాల యొక్క వివాహం కాదు. నిబంధనను నియమించింది బోధకుడు కాదు, సంఘం కాదు, దేవుడు తనకు తాను గానే నిబంధనను నియమించాడు; కాబట్టి వివాహాన్ని చెల్లనట్లుగా చేయగల వ్యక్తి దేవుడు మాత్రమే (మత్తయి 19:4-6). దేవుడు తన చిత్తంలోనే ప్రభుత్వాలను నియమించాడు (రోమా 13:1; అపొ. కార్య. 5:29).

భార్యాభర్తలు స్వతంత్ర కుటుంబమైయున్నారు; అయిననూ, ఇది ప్రజా స్వామ్యంగా గాని ఒకరిపై ఒకరు ఏలే కార్యంగా గాని లేదు. భర్త క్రీస్తును తన శిరస్సుగా కలిగియున్నంత కాలం స్త్రీకి శిరస్సు పురుషుడే (1 కొరింథీ. 11:3). ఎన్నుకోవడానికి ఉండే భార్య హక్కును దేవుడు తీసివేయటం లేదు (అపో. కార్య. 5:7-10). వివాహానికి ముందు ఒక క్రైస్తవ భాగస్వామిని ఎన్నుకోవటానికి ఇరువర్గాల వారు హక్కును కలిగియున్నారు (2 కొరింథీ. 6:14-18). వారి లైంగిక సంబంధం ద్వారా కలిగిన పిల్లలు దేవుని నిత్య రాజ్యం కొరకు పెంచబడే వారుగా ఉండాలని దేవుడు ఈ సూత్రాలన్నిటిని ఏర్పాటు చేసాడు (యెషయా 43:6,7). దేవుడు పరిత్యాగాన్ని (divorce) ద్వేషిస్తున్నాడు. దేవుని రాజ్య కుటుంబం వలె ఉన్న మాదిరిని కోల్పోవడంతో పాటు ఆయన చిన్న బిడ్డలు తొట్రిల్లేలా ఇది కారణమవుతుంది, గనుక దేవుడు పరిత్యజించటాన్ని ద్వేషిస్తాడు (మలాకీ 2:13-16; మత్తయి 18:10-14; హెబ్రీ. 2:11-13). తప్పు చేసిన వారిని బట్టి వివాహమందు ఉన్న ఒకని లైంగిక సంతృప్తి కార్యక్రమాన్ని పరిత్యాగం అనేది బద్ధలయ్యేలా చేస్తుంది.

దేవుడు నియమించిన వివాహ వ్యవస్థను గూర్చి అంత గట్టిగా చెప్పడం దేనికి? ఎందుకంటే క్రైస్తవులు లైంగిక సంతృప్తిని పొందటం కోసం యేసు జీవ నియమము యొక్క మూలలు వివాహమందు ఉన్నాయి. కొన్ని సార్లు క్రొత్తగా తిరిగి జన్మించిన క్రైస్తవులు వారి లైంగిక కోరికను తీర్చుకోవటానికి అంగీకార యోగ్యమైన మార్గమేదీ లేని చోట తమ్మును తాము కనుగొంటారు. ఒక విడిపోయిన సందర్భంలో అపరాధంతో ఉండటం వలన ఇది జరగవచ్చు లేక వ్యభిచారం కాకుండా మరొక కారణం చేత విడనాడబడిన సందర్భంలో ఇది జరగవచ్చు. లైంగికమైన కోరిక అనేది బాగా గట్టిగా ఆశించే కోరిక. కనుక ఏమి చేయాలి? క్రింద కొన్ని అవకాశాలున్నాయి:

1. వ్యక్తపరచుట : (Expression) — జీవ నియమాలను తెలియదన్నట్లు వాటిని విడిచిపెట్టి వాంఛను వ్యక్తపరచుట.

2. అణచుకొనుట : (Suppression) — నిగ్రహమును ఖండితంగా పాటించుము. వ్యక్తపరచటానికి అవకాశమివ్వవద్దు. యేసు తన మనస్సులో ఇలాంటి ఆలోచన విధానాన్ని కలిగియుండవచ్చు, అందుకే ఆయన ఇలా అన్నాడు, "నీ కుడి కన్ను నిన్ను అభ్యంతర పరచిన యెడల దాని పెరికి నీ యొద్ద నుండి పారవేయుము; నీ దేహమంతయు నరకములో పడవేయబడకుండ నీ అవయవములలో నొకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా". మత్తయి 5:29. కొన్ని విషయాలలో చలనం లేని స్థితిని పాటించుటకు మనమింకా ఆత్మీయంగా సరిపడినంత ఎదగలేదు. అలాంటి విషయాలలో మనం దురాశకు లోనయ్యే అవకాశముందని కొంతమంది క్రైస్తవులు గుర్తించాల్సిన అవసరత ఉంది. మన దురాశ కొరకు మనం ఏర్పాట్లు చేసుకోకూడదని మనం నిశ్చయించుకోవాలి (యాకోబు 1:13-15). ప్రతిఫలంగా, మన బలహీనతను చేర్చుకొని మరియు మన దురాశకు ఏర్పాట్లు చేసి వ్యక్తపరిచేలా చేసే పరిస్థితుల నుండి మనం దూరంగా ఉండాలి. తిరిగి జన్మింపక మునుపు లేదా మారు మనస్సునకు ముందు స్వలింగ సంపర్క దోషులుగా ఉండిన క్రైస్తవులు వారి లైంగిక అక్కరలతో వ్యవహరించు కోవడానికి ఈ అవకాశాన్ని పరిగణించాల్సిన అవసరముంది (1 కొరింథీ. 6:9). దురాశ సంబంధమైన అవకాశాలకు పరిష్కారం ఆత్మీయ ఎదుగుదలలో కనబడుతుంది (రోమా 13:14).

3. నిరోధించుట : (Repression) — ఒక వ్యక్తి వ్యక్తపరచుటకు ఆలోచన కలిగియుండలేదనే వాంఛతో వ్యవహరించటానికి ఇది చాలా భయంకరమైన విధానం. నిరోధించుట అంటే వాంఛను వ్యక్తపరచడం జరగదు మరియు వాంఛ యొక్క ఉనికిని ప్రవేశింప చెయ్యదు. ఈ ఉపాయాన్ని ఉపయోగించే ప్రజలు తమ్మును తాము మోసగించుకుంటున్నారు; అయిననూ, ఈ విధానంలో ఒకని మనస్సులో నుండి వాంఛను మూసి వేయలేరు. దానికదే వ్యక్తమవ్వటానికి మరొక మార్గాన్ని అది కనుగొంటుంది. చాలామంది ప్రజలు భయాల వలన అపరాధం వలన మరియు అంగీకారయోగ్యం కాని ప్రవర్తన వలన బాధపడుతున్నారు. ఎందుకంటే వారు కొన్ని వాంఛలను నిరోధించారు. వారు తమ మనస్సులలో ఒక భాగంలో వాటిని పెట్టి తలుపు మూయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ఆ వ్యక్తి గుర్తించలేని అసామాన్యమైన పద్ధతులలో అవి వ్యక్తపర్చబడతాయి.

4. మళ్లించుట : (Sublimation) — అపొస్తలుడైన పౌలు జరిగించింది మళ్లించుకునే పద్ధతియై వుంది. అలాగే క్రైస్తవులు 1 కొరింథీ. 7:8, 29-38లో ఉన్న వాటిని ఎంచుకొనవచ్చని అతడు సూచించాడు. ఈ పరిస్థితిలో, ఒక వ్యక్తి కోరిక యొక్క శక్తిని తీసుకొని మరొక గురివైపు మళ్లిస్తాడు. పౌలు తన సమయాన్ని శక్తిని అపొస్తలత్వం కోసం ఉపయోగించాలని కోరాడు. లైంగిక చర్య కోసం అతడు అక్కర కలిగియున్నాడనే విషయం చెప్పడానికి అతడు

తృణీకరించలేదు. అయితే పేతురు తన భార్యను వెంటబెట్టుకొని వెళ్లినట్టుగా, పౌలు అలాంటి సమయాన్ని, శక్తిని ఇతర యోగ్యకరమైన లక్ష్యాల కోసం వాడాడు. (1 కొరింథీ. 9:5, 24-27).

## చర్చకోసం ప్రశ్నలు

1. ప్రజల స్వాభావిక అవసరతలకు సంతృప్తినిస్తాయని వారు తలంచే కార్యక్రమాలలో వారు ఎంత ఆసక్తిని కల్గియుంటారు?
2. ప్రతి భాగస్వామికి వివాహమందు తప్పక నెరవేర్చబడాల్సిన స్వాభావిక కోరికలను పేర్కొనండి.
3. మన స్వాభావిక అక్కరలను గూర్చిన సమాచారాన్ని ప్రజలు చెప్పున్నప్పుడు, క్రైస్తవులకు అవసరమైన ఒక జవాబుకు మొదటి ప్రశ్న ఏమిటి?
4. ఒకని లైంగిక అవసరతల సంతృప్తిని వెదకటానికి ఉన్న చిక్కులలో కొన్ని ఏమిటి?
5. దురాశకు ప్రేమకు వ్యత్యాసమేమిటి?
6. వ్యభిచారం చేయకుండా ఉండే నిమిత్తం ప్రజలకు యేసు బోధించిన ఒక మార్గం ఏమిటి?
7. ఏ పద్ధతిలో ఎక్కువ వ్యభిచారం జరుగుతుంది?
8. మన లైంగిక అక్కరల సంతృప్తికై వివిధ తత్వాలను ప్రయోగించడంలో తప్పేమిటి?
9. సాధారణంగా, పరిత్యాగంలో (divorce) బలయ్యేదెవరు? వారు గాయ పరచబడే కొన్నిటిని పేర్కొనండి.
10. వ్యభిచారాన్ని గూర్చిన యేసు బోధ మోషే ధర్మశాస్త్రానికి ఎలా వ్యత్యాసమైనదిగా ఉంది?
11. దురాశను నిర్వచించండి. దురాశకు లోనయ్యే అవకాశంతో క్రైస్తవులెలా వ్యవహరిస్తారు?
12. మత్తయి 5:28లో యేసు తన బోధను పురుషులకే గాని స్త్రీలకు ఎందుకు ఉద్దేశించలేదు?
13. ఒక వ్యక్తి యొక్క లైంగిక కోరిక యొక్క సంతృప్తి వారి గుణానికి ఎలా సంబంధించిందిగా ఉంటుందో వివరించండి.
14. దేవుని ప్రణాళిక ప్రకారంగా ప్రజలు లైంగిక కోరికలను తీర్చుకోలేని పరిస్థితిలోనికి వారెలా వస్తారు?
15. పైన చెప్పబడిన పరిస్థితికి జవాబులో ఉన్న వ్యక్తి, దేవుని ప్రణాళిక ప్రకారం సంతోషకరమైన మరియు బహుమానం పొందే జీవితాన్ని జీవించే నిమిత్తం అతడు ఏం చేయాలి?
16. లైంగికమైన అతిక్రమాన్ని గూర్చి ప్రజలు చర్చించుకునేటప్పుడు వివాహమను విషయాన్ని గట్టిగా ఎందుకు నొక్కి ఒక్కాణించి చెప్పాలి?